ప్రజా విశ్వంభర
V3 NEWS లక్ష్యం సమాజహితం

అందరికీ సమాన హక్కుల కోసం కృషి చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

- ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్

విశ్వంభర, సంగారెడ్డి : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశ్వంభర, ఆత్మకూరు(ఎం-): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఆదివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

విశ్వంభర, సూర్యాపేట: ఆదివారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ నరసింహ చారి, అర్ఎస్ఐ లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పునీత ఆంథోనీ చర్చిలో ఈస్టర్ వేడుకలు

విశ్వంభర, హనుమకొండ : హనుమకొండ రెండవ డివిజన్ వంగపహాడ్ పునీత ఆంథోనీ చర్చిలో విచారణ గురువు ఫాదర్ జెరోం ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫాదర్ ఇన్నారెడ్డి, బ్రదర్ చౌహన్ విచ్చేశారు ఈస్టర్ వేడుకలను వంగపహాడ్ లోని కల్వరి కొండపైన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ లు మాట్లాడుతూ.. ఈస్టర్ వేడుకలను ప్రపంచ దేశంలోని ప్రజలందరూ పండుగను జరుపుకుంటారనీ అన్నారు. యేసు శిలువ మార్గం గూర్చి తాను పడిన శ్రమల గూర్చి తాను కార్చిన ప్రతి రక్తం బొట్టు ప్రజల శ్రేయస్సు కోరకేనని ప్రజలు చేసిన పాపాలను తన రక్తంతో కడిగి పునీతం చేశారన్నారు.ఏసుక్రీస్తు మరణించి సమాధిలో ఉండి 3వ రోజున లేచిన రోజును ఈస్టర్ పండుగను జరుపుకుంటారు.ప్రజలు ఏసు ప్రభువును చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్త పరుస్తారని తెలిపారు.గుడ్ ఫ్రైడే నుండి ఈస్టర్ పండుగకు ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ప్రజల కోసం ప్రార్థనలు చేసి ఏసుప్రభు ఆశీస్సులు కలగాలన్నారు. ప్రపంచంలోని ప్రజలందరికి ఏసుప్రభు ఆశీర్వాదం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దోమకొర్నేల్, ఉపదేశి అద్దూరి స్వామి, దోమ మురళి, మంద కిషోర్ ,బొక్క ప్రసాద్, పొన్నాల ఆంటోనీ ,పసుల ప్రసాద్, పసుల దాసు, పసుల దేవయ్య, సుదర్శన్, కుమార్,ప్రకాష్, ఫోటో రమేష్, రాజమౌళి, శారద, సంపూర్ణ, గణిపాక మరియ, మంద చోటక్క ,పసుల స్వీటీ, నర్మెట్ట జీవిత, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలా అమలుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

విశ్వంభర, హైదరాబాద్ : ఆరు గ్యారంటీలా అమలు పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటిగా అమలు చేస్తూ పరిపాలనలో దూసుకుపోతుంటే ప్రజల్లో సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కిషన్ రెడ్డి అసత్యాలను వల్లే వేస్తున్నారన్నారు. కళ్ళు ఉండి కూడా చూడలేని కబోదిగా కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమల్లో భాగంగా విడుతలవారీగా రైతు రుణమాఫీ యాభై లక్షల గృహాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళ సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, దాదాపు అరవై వేల ఉద్యోగ కల్పన ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేసినవి కావా? అని కిషన్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం కాబట్టే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే సీఎం రేవంత్ పనితనానికి నిదర్శనం అని గుర్తుంచుకోవాలన్నారు. గత పదకొండు సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏపాటిగా అమలు చేశారొ చెప్పాలన్నారు . జన్ దన్ ఖాతాల్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదో కిషన్ రెడ్డి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఇస్తామన్న కోటి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదో నిరుద్యోగులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. జిఎస్టి పేరుతో పేద ప్రజల రక్తం పిలుస్తూ అనేకసార్లు మార్పులు చేర్పులు చేసింది మీ ప్రభుత్వం కాదా అని అన్నారు . ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయ్యారు కాబట్టే మీరు ప్రాతినిత్యం వహిస్తున్న పార్లమెంట్ పరిధిలో జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మీ పార్టీకి డిపాజిట్ కూడా రాలేని విషయాన్ని మీరు మర్చిపోయారా కిషన్ రెడ్డి అని గుర్తు చేశారు.కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నాడు అని పేర్కొన్నారు . సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కేరళలో మీరెన్ని సర్కస్ ఫీట్లు చేసిన బిజెపికి డిపాజిట్లు కూడా రావని బండి సుధాకర్ పేర్కొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శనీయం

విశ్వంభర, హనుమకొండ: సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శనీయమని ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు.హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం డైరెక్టర్లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ లు పూలతో నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా సామాజిక విప్లవానికి నాంది పలికిన మహానుభావుడని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాసేవకుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన నిర్వహించిన పాత్ర దేశ నిర్మాణంలో కీలక మలుపు తిప్పిందని పేర్కొన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించడమే లక్ష్యంగా ఆయన చూపిన దారిని ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, గౌరవం, అవకాశాల సమానత్వం కోసం ఆయన చూపిన మార్గం నేటికి ఆదర్శమని, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఆశయాలే ప్రేరణగా ఉన్నాయని స్పష్టం చేశారు. సమాజంలో సమానత్వాన్ని బలోపేతం చేయడం, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా చూడడం అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.:ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ , సివిఓ బోనాల కిషన్ ,, సీజీఎం రవీంద్రనాథ్, కంపెనీ సెక్రటరీ కె. వెంకటేశం, జీఎంలు వేణు బాబు, గిరిధర్, ప్రభావతి, కళాధర్ రెడ్డి, నీలరపు రాజేందర్, నాగేశ్వర్ రావు, దేవేందర్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

'కవచ్' రక్షణ వ్యవస్థ క్షేత్ర స్థాయి పరీక్షలు విజయంతం



విశ్వంభర, జిహెచ్ఎంసి: రైల్వే భద్రతా పెంపు చర్యల పట్ల దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశలో భాగంగా , గత ఆర్థిక సంవత్సరం (202526)లో జోన్ నెట్‌వర్క్ వ్యాప్తంగా 'కవచ్ 4.0'స్వదేశీయంగా రూపొందించిన రైలు రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టబడ్డాయి. దీనికి అనుగుణంగా, రైల్వే బోర్డు నిర్దేశించిన 402 రూట్ కి.మీ.ల లక్ష్యాన్ని అధిగమిస్తూ, ఈ జోన్ 487 రూట్ కి.మీ.ల మేర సంబంధించిన క్షేత్ర స్థాయి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. పకడ్బందీ ప్రణాళిక మరియు సమర్థవంతమైన అమలు ఫలితంగానే ఈ అద్భుత విజయం సాధ్యమైంది. గత ఆర్థిక సంవత్సరంలో 357 రూట్ కి.మీ.ల మేర లక్ష్యానికి గాను, ఈ జోన్ 479 రూట్ కి.మీ.ల 'ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్' వ్యవస్థను కూడా ప్రారంభించింది. ఈ రక్షణ వ్యవస్థ రైల్వే సెక్షన్ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

'కవచ్ 4.0' వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరీక్షలు కాజీపేట - పెద్దంపేట (101 రూట్ కి.మీ.), మల్కాజిగిరి - కామారెడ్డి (106 రూట్ కి.మీ.), చర్లపల్లి - రఘునాథపల్లి (79 రూట్ కి.మీ.), గుంతకల్లు - రాయచూరు (120 రూట్ కి.మీ.), ముద్ఖేడ్ - పర్భణి (81 రూట్ కి.మీ.) మధ్య ఉన్న రైల్వే సెక్షన్లలో నిర్వహించబడ్డాయి. పైన పేర్కొన్న సెక్షన్లలో 'లోకో కవచ్' పరీక్షలు కూడా విజయవంతంగా పూర్తి చేయబడ్డాయి.దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం (202526)లో, కాజీపేట - బల్హార్షా, విజయవాడ - దువ్వాడ మరియు వాడి - రేణిగుంట మధ్య ఉన్న వివిధ సెక్షన్లలో, మొత్తం 479 రూట్ కి.మీ.ల మేర 'ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్' వ్యవస్థను పూర్తిచేసి ప్రారంభించింది. 'ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్' అనేది రైళ్ల రాకపోకలను ఆటోమేటిక్ స్టాప్ సిగ్నల్స్ ద్వారా నియంత్రించే ఒక రైల్వే నిర్వహణ విధానం. రైళ్లు ఆయా మార్గాల గుండా ప్రయాణించేటప్పుడు, ఈ సిగ్నల్స్ స్వయంచాలకంగా పనిచేస్తాయి. ఒకే దిశలో ప్రయాణించే రైళ్లు, వెనుక నుండి ఢీకొనే ప్రమాదం లేకుండా, సురక్షితమైన రీతిలో ఒకదాని వెనుక ఒకటి ప్రయాణించేలా అనుమతించే విధంగా ఈ 'ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్' వ్యవస్థ రూపొందించబడింది. ఇది రైల్వే నిర్వహణ ఖర్చులను వ్యయాలను తగ్గిస్తుంది, రైల్వే సెక్షన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు రైళ్ల సగటు వేగాన్ని పెంచడంలో కూడా తోడ్పడుతుంది. దక్షిణ మధ్య రైల్వే ఈ వ్యవస్థను ప్రారంభంలో నెట్‌వర్క్‌లోని అధిక రద్దీ గల మరియు ప్రధాన రైలు మార్గాలలో అమలు చేస్తున్నది . దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ మరియు కవచ్ క్షేత్రస్థాయి ప్రయోగాలను రికార్డు స్థాయిలో ప్రారంభించడంలో జోన్‌కు సహాయపడిన జోనల్ మరియు డివిజనల్ స్థాయిలలోని సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ విభాగాల అధికారుల ఉత్తమ పనితీరును మరియు వారి కృషిని అభినందించారు. జనరల్ మేనేజర్ భద్రతను పటిష్టపరచడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా కవచ్ మరియు ఏ.బి.ఎస్ లను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టనున్నట్లు తెలిపారు.

మాదిగల ఓట్లు మాదిగలకే నినాదంతో ప్రజల్లోకి వెళ్తాం

మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు..

విశ్వంభర, బషీర్ బాగ్ : మాదిగల ఓట్లు మాదిగలకే అన్న నినాదంతో ప్రజల్లోకెళ్తామని మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు తెలిపారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాదిగ ప్రముఖులు, పెద్దలతో కలిసి మాదిగ మహాశక్తి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 30 ఏళ్లుగా ప్రజలకు సేవ చేశానన్నారు. మాదిగ జాతి అభివృద్ధికి తన జీవితాంతం కృషిచేస్తానని తెలిపారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో మాదిగలకు రేషన్ కార్డు, ఇల్లు తప్ప ఏం లేదన్నారు. ఎన్టీఆర్ తప్ప, ఏ రాజకీయ నాయకుడు మాదిగలను గౌరవించలేదన్నారు. మాదిగలను గద్దెను ఎక్కించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 50వేల మంది మాదిగలుంటారని, మనం ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మన ఓట్లు మనం వేసుకొంటే మన మాదిగ బిడ్డలు ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, ఎంపిలు అవుతారని తెలిపారు. ఇప్పటికే ఎంతో నష్టపోయామని, మాదిగలంతా తనకు మద్దతుగా ఉంటే తెలంగాణ రాజకీయం మారిపోతుందన్నారు. కులానికి ఓటు వేయాలని, పార్టీలను చూసి ఓట్లు వేస్తే మనం ఎదగలేమని చెప్పారు. వర్గీకరణ ఉద్యమంలో అమరులైన బాధిత కుటుంబాలకు సిఎం రేవంత్ రెడ్డి రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం చేయాలని కోరారు. మాదిగ ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కనకయ్య, విజయ్, చిలుక భాస్కర్, వీరాస్వామి, ప్రొఫెసర్ విద్యాసాగర్, అడ్వకేట్ నాగభూషణం, ప్రసాద్, వాసు, గాయకుడు రాంబాబు, తిరుపతి, నారాయణ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ హాకథాన్‌లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఘన విజయం

విశ్వంభర, హైదరాబాద్: గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'స్పోర్ట్స్ హాకథాన్'లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబర్చి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన యువ షట్లర్లు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. అండర్9 విభాగం సాన్వి చేలూరి అసాధారణ ప్రతిభను చాటి అండర్9 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టైటిళ్లను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది.అండర్13 బాలుర విభాగం శ్రీ లిఖిత్, అద్వైత్ సంబరి జోడి అద్భుతమైన సమన్వయంతో ఆడి ఫైనల్స్‌కు చేరుకుని, రన్నరప్ (వెండి పతకం) స్థానాన్ని దక్కించుకున్నారు.అండర్15 బాలికల విభాగం : ఈ టోర్నీలో సాన్వి లట్టాల ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సెమీఫైనల్‌లో ఒడిశా క్రీడాకారిణి అర్చిసా పండాపై 1507తో విజయం సాధించిన సాన్వి, ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్‌లో సాయి గచ్చిబౌలికి చెందిన టాప్ ర్యాంకర్ తనిష్ట శ్రీనివాస్‌పై 1511 స్కోరుతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారుల విజయంపై అకాడమీ హెడ్ కోచ్, జాతీయ స్థాయి క్రీడాకారుడు వేణు ముప్పాల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అకాడమీ శిక్షణ నాణ్యతకు ఈ విజయాలే నిదర్శనం అన్నారు. యువ క్రీడాకారులను ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. క్రీడాకారుల్లో క్రమశిక్షణ, నైపుణ్యాన్ని పెంచేందుకు తాము నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు.వేసవి సెలవులను పురస్కరించుకుని మ్యాచ్ పాయింట్ అకాడమీ ఏప్రిల్ 5 నుండి జూన్ 5 వరకు ప్రత్యేక 'సమ్మర్ కోచింగ్ క్యాంప్'ను నిర్వహిస్తోందన్నారు. ప్రొఫెషనల్ శిక్షణ పొందాలనుకునే ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

విశ్వంభర, దోమ: దోమ మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో యా పీర్ సయ్యది 21వ ఉత్సవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సయ్యద్ సిరాజుద్దీన్ తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాలలో మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాకొండా అంతిరెడ్డి పాల్గొని కవ్వాలి, దీపారాధన, భజన కార్యక్రమాల్లో పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దర్గా ఉత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని, ప్రజలంతా యాపీర్ సయ్యది ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మొగులయ్య గౌడ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ బాటలో నడుస్తాం

విశ్వంభర, అనంతపురం: డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి సందర్భంగా అనంతపురం కే ఎస్ ఆర్ కళాశాల ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముత్యాలప్ప మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో దశాబ్దాల తరబడి రాజకీయ పదవులు నిర్వహించిన అగ్ర గన్యులలో శ్రీ బాబు జగ్జీవన్ రామ్ ఒకరు స్వతంత్ర సమరయోధుడు పరిపాలన దక్షకుడు దళిత వర్గాల నాయకుడు భారత జాతీయ సమగ్రతకు జీవం ధార పోసిన నిష్కలంక దేశభక్తుడు రాజకీయ మేధావి సుష్మ నితిత ఆలోచన పరడు కార్యసాధకుడు గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్,అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ,ఏపీ ఎమ్మార్పీఎస్ రాప్తాదు నియోజకవర్గ అధ్యక్షులు తూముచెర్ల సాకే నరసింహులు,ఎమ్మార్పీఎస్ ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ రాప్తాదు కన్వీనర్ ఆంధ్ర లక్ష్మన్న, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘన నివాళులు

విశ్వంభర, పరిగి: పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అతని విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మూడవ హనుమంతు, కౌన్సిలర్లు అక్బర్, యూసుఫ్, డిసిసి కార్యదర్శి రామచంద్ర యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, సర్వర్, మాణిక్యం, మహిపాల్, జగన్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి సేవలు అమోఘం

విశ్వంభర, సూర్యాపేట: నాకు లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు నేను ఏష బోయిన శ్యామల నాకు రెప్పవాలడం (టోసిస్)కండ్లు అవపడక చాలా రోజులు అవడంతో సూర్యాపేట లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రికి వెళ్లడంతో డాక్టర్లు శస్త్ర చికిత్స చేశారు.ఇప్పుడు నేను డాక్టర్లు చికిత్స చేయడంతో కనురెప్ప తెర్చుకోగలుగుతున్నాను. లైన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి సేవలు అమోఘం గా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, కు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశ్వంభర, ఆత్మకూరు(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఆదివారం రోజు భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరెళ్ళరమేష్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఉప్పల నరసయ్య, నార్కట్పల్లి సహదేవ్,జోగు సాయిలు,నార్కట్పల్లి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

విశ్వంభర, ఇనుగుర్తి : సామాజిక సమానత్వం,దళితుల హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.సర్పంచులు తమ్మడపల్లి కుమార్,జాటోతు హరిచంద్, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,దార్ల రామ్మూర్తి లతోపాటు పలువురు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోదార్ల రామ్మూర్తి,బేతమల చంద్రయ్య. మామిడి అశోక్. వేముల శ్రీనివాస్,రాజాలు,గుజ్జునూరి వెంకన్న (గద్దం),గుజ్జునూరి వెంకన్న (డబ్బా)పప్పుల వెంకన్న (టీచర్) మల్లె పాక రమేష్,పప్పుల యాకయ్య,మంకాళి యాకయ్య,చీదురు రాము,తమ్మడపల్లి పవన్,పడాల కుమార్, పసునూరి జంపయ్య,గుజ్జునూరి అనిల్ కుమార్, ఇసంపల్లి జానీ,వల్లంల మురళి,చిన్నాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాబుజీ చేసిన కృషి చిరస్మరణీయం

విశ్వంభర, జిహెచ్ఎంసి: భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని టీజీఎస్ఆర్టీసీ ఘనంగా నివాళులర్పించింది. సంస్థ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈడీ సిహెచ్. వెంకన్న, అధికారులు మరియు సిబ్బంది బాబుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ అడ్వైజర్ శ్రీమతి విజయపుష్ప, టీజీఎస్ఆర్టీసీ సీటీఎం (ఎం&సి) శ్రీ.శ్రీధర్, సీసీఈ శ్రీమతి కవిత, పలువురు సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్మృతికి అంజలి ఘటించారు.

బాబూ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

విశ్వంభర, ఆత్మకూరు-(ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పూలమాలతో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి అనంతరం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ జగజ్జీవన్ రామ్ గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల కో కన్వీనర్ మందుల విజయ్ మాదిగ,సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,పట్టణ నాయకులు వేముల నర్సింగ్ రావ్ మాదిగ,కనుకుంట్ల మహేష్ మాదిగ,కొంగరి విద్యాసాగర్ మాదిగ,ఇంజమూరి రమేష్ మాదిగ,బీసీ సంఘం నాయకులు గద్దం వీరాస్వామి గౌడ్,తవిటి రాజు ముదిరాజు,మైనార్టీ సంఘం నాయకులు మజీద్, గద్దం గణేష్, రవి, వెంకటయ్య మాదిగ, నర్సింహ్మ ,తదితరులు పాల్గొన్నారు.